ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 24-05-2026 సంపుటి : 1 సంచిక :333 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో భేటీ

**నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో..**



ప్రధాని మోదీ తో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ (పీఎంవో)లో సుమారు గంటకు పైగా వీరి భేటీ కొనసాగినట్లు సమాచారం. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై చర్చలు జరిపినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అంతేకాకుండా స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపైనా ఫలవంతమైన చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

## ఇరాన్‌పై మరోసారి దాడులకు.. అమెరికా సన్నద్ధం..!

- అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించి ఏ క్షణంలోనైనా ప్రకటన రావొచ్చని వార్తలు వస్తుండగా..
- చివరి నిమిషంలో దౌత్య ప్రయత్నాలు విఫలమైతే సైనిక చర్యకు దిగే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది
- ట్రంప్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌తోపాటు కీలక అధికారులతో శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఇరాన్‌పై తదుపరి తీసుకోవాల్సిన చర్యల




మరోవైపు ఇరాన్‌పై మరోసారి దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందనే నివేదికలు వెలువడుతున్నాయి. . ఈమేరకు అమెరికా అధికారులను ఉటంకిస్తూ అక్కడి మీడియాలో కథనాలు వస్తున్నాయి..ఇరాన్‌తో చర్చలు విఫలమైతే.. వెంటనే సైన్యాన్ని రంగంలోకి దించే విషయం గురించి వారు మాట్లాడుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి.

## గోదావరి పుష్కరాల పనులకు రూ.వెయ్యి కోట్లు.. తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

- వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయింపునకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.



జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్‌ఎఫ్, సీఐఎస్‌ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది.






## సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం: సీఎం చంద్రబాబు

**రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఏఐ డాక్టర్**

'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. రప్పారప్పా రంకెలు.. జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా?సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటులేదని సీఎం అన్నారు."అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా?

## ప్రధాని మోదీని కలిసి రామ్మోహన్ నాయుడు కుటుంబం



కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు కుటుంబ సమేతంగా శనివారం ప్రధాని మోదీని కలిశారు. ఈ రోజు తమ కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణమని పేర్కొన్నారు. "ప్రధాని మోదీ అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత.. మా కుటుంబంలోని మూడు తరాలనూ ఆకట్టుకుంది.

## శాసనసభ విప్ పదవికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా



రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శాసనసభ విప్ పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి ఈమేరకు రాజీనామా పత్రాన్ని అందజేశారు.



## ఆపరేషన్ క్లీన్ స్వీప్..

**ప్రారంభించిన మంత్రి నారాయణ**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రారంభమైంది. మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా నాలుగు వారాల పాటు జరిగే కార్యక్రమాన్ని విజయవాడలో మంత్రి నారాయణ ప్రారంభించారు.

## పర్యాటకుల భద్రతకు 'పర్యాటక పోలీస్'



- క్యాబినెట్‌లో చర్చించి అమలుకు సన్నాహాలు
- 50 వేల మంది యువతకు ఎకో టూరిజంలో ఉపాధి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూట్ మ్యాప్‌తో ప్రత్యేక యాప్
- ఆ 200 దర్శనీయ ప్రాంతాలను టూరిజం సర్క్యూట్‌గా తీసుకొచ్చి, పర్యాటక సంస్థలు ఇచ్చే టూరిజం ప్యాకేజీలు అందేలా ప్రణాళిక రూపొందించాలి

ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి కొత్త ప్రదేశాలు చూసేందుకు రాష్ట్రానికి వచ్చే వారికి పూర్తి భద్రత కల్పించేందుకు 'పర్యాటక పోలీసు' విధానం అమల్లోకి తెచ్చేలా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పర్యాటకులతోపాటు, దేవాలయాలను దర్శించడానికి వచ్చే భక్తులకు భద్రత కల్పించాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రంలో 50 వేల మంది యువతకు ఉపాధి లభించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి భద్రత ఉంటుందనే గుర్తింపు జాతీయ స్థాయిలో దక్కుతుందన్నారు.

## సీఏలు పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు

చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్స్‌లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు.



# 1998 - 99 పదవ తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు వితరణ



గాయత్రి వార్తలు

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ 1998 - 99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ బ్యాచ్ లో అర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి,మృతి చెందిన వారికి సాయం చేసి ఆదుకున్నారు.అమృతలూరు మండల పరిధిలోని పాంచాళవరం గ్రామానికి చెందిన రావూరి దుర్గకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో రూ.10 వేలు,అదే క్రమంలో అమృతలూరు ఉత్తర దళితవాడ నందు అదే బ్యాచ్ మేట్ పెదపూడి హనుమంతు గత సంవత్సరం మరణించగా అతని కుటుంబానికి రూ.40 వేలు, విద్యార్థుల శ్రేయస్సు కోరి పాఠశాల అభివృద్ధి కి రూ.9 వేలు శనివారం రాత్రి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో చదలవాడ శివకృష్ణ,కొండమూరి భాస్కర్,షేక్ ఖాసిం, పమిడిపాముల సుధాకర్, బన్నారావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికులకు రెండో రోజు మజ్జిగ పంపిణీ చేసిన టీడీపి నేత మిరియాల శ్రీను


గాయత్రి వార్తలు



ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచనలతో ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో ఉపాధి శ్రామికులకు టిడిపి సీనియర్ నాయకులు,మండల మాజీ ప్రతిపక్ష నేత మిరియాల శ్రీను ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఉదయం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనుల వద్ద ఉన్న కూలీలకు మజ్జిగ అందించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో కూలీలకు వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు.రక్తపోటు (బీపీ), షుగర్ వంటి ప్రాథమిక వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల వెంకటరాజు,రామిశెట్టి శ్రీను,బద్దేటి వెంకట్రావు,ఏపూరి తిరపతయ్య,దువ్వా గంగబాబు,కాశపు బుచ్చయ్య,గంధం కొండమ్మ,గవిరెడ్డి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు మరియు ఉపాధి హామీ కూలీలు కూడా హాజరయ్యారు.వేసవి తీవ్రతలో కూలీల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం చేపట్టిన మిరియాల శ్రీనుని పలువురు అభినందించారు.

# అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



కుక్కునూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి సీడీపీఓ అనంతలక్ష్మి శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో 2 మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు, 1 మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, 45 అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు దాచారం, రామవరం కేంద్రాల్లో ఉండగా, మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు కోయగూడెం కేంద్రంలో ఖాళీగా ఉందన్నారు. అలాగే పలు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాలి పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పోస్టులకు ఎస్టీ కులానికి చెందిన స్థానిక వివాహిత మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 2026 జూలై 1 నాటికి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి కాగా, దరఖాస్తుదారులు సంబంధిత గ్రామానికి చెందినవారై ఉండాలని, టీసీతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జూన్ 4వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని సీడీపీఓ అనంతలక్ష్మి కోరారు.

# జిల్లాలో జనగణన త్వరగా పూర్తిచేయాలి

**- బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపునకు జనగణన ప్రధానమైనది**

**- తాళాలు వేసిన ఇళ్లకు శని, ఆదివారాలలో వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవాలి**

**- జనగణన పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జనగణన పురోగతిపై శనివారం అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బడ్జెట్ లో నిధుల కేటాయింపులో జనగణన వివరాలు అత్యంత ప్రధానమైనదని, సరైన జనాభా వివరాలు లేకపోతే బడ్జెట్ నిధుల కేటాయింపులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. గణగణన ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు వివరాలు, తదితర వివరాలను అందించేలా ప్రజలకు అవగాహన కలిగించి, నూరుశాతం గణన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్లగణనను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రగతి చూపించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు ఇండ్లగణన సమయంలో చాలా ఇళ్ళు తాళం వేసి ఉంటున్నాయని సమస్యను తెలియజేయగా వాటిపై కలెక్టర్ స్పందిస్తూ ఇళ్లకు తాళం వేసిన ఇళు ్ళ, ఖాళీగా ఉన్న ఇళ్ల సంఖ్య 62 వేల వరకు ఉన్నాయని తహసీల్దార్లు తెలియజేస్తున్నారని, తాళం వేసిన ఇళ్ల యజమానులు ఫోన్ నెంబర్లు పక్కవారిని అడిగి ఫోన్ ద్వారా వారి వివరాలు నమోదు చేయాలనీ, శని, ఆదివారాలలో అందరూ ఇంటివద్ద అందుబాటులో ఉంటారని, ఈ రెండురోజుల్లో గణన పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో జనగణనలో ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా గణన చేయాలన్నారు. ఎట్టిపరిస్థితులలోనూ జనగణన ప్రక్రియను వెంటనే పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ అనురాధ, ఆర్డీఓ లు కిషోర్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్(సర్) కు రాజకీయ ప్రతినిధులు సహకరించాలి





**- పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి**

**- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లాలో ఓటరు జాబితాలను పారదర్శకంగా, దోషాలు లేకుండా నవీకరించడానికి చేపట్టిన ప్రక్రియ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐఆర్)పై రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్ పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) లో భాగంగా జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని, జూలై 21వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. తదుపరి జూన్ 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటర్లు జాబితా విడుదల చేస్తారని తెలిపారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలకమన్నారు. ఇందుకు సంబంధించి జూన్ 05 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఇఆర్వోస్, ఏఇఆర్వోస్, బూత్ లెవెల్ అధికార్లు, సూపర్వైజర్లు, తదితరులకు శిక్షణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణకు ఏర్పాట్లు, ఫారమ్స్ శిక్షణ, ముద్రణ, తదితర కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకూ బూత్ లెవల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ వర్కు షాపు ను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని గుర్తింపు పొందిన పార్టీల తరపున పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ , తదితర అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. జిల్లావ్యాప్తంగా జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా, సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వి. స్టాన్లీ బాబు, ఎల్. సుభాష్, రాజనాల రామమోహనరావు, నెరుసు నెలరాజు, ఏ . రతన్ కాంత్, ఆర్. లింగరాజు, డి.ఎన్ .వి.డి. ప్రసాద్, ప్రసాద్, ఎం. వెంకటనగరాజు, కలెక్టరేట్ సిబ్బంది అచ్యుత్, నాయక్, రాజేష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మేలు చేసే విషయంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారు

**-రూ.17.5 కోట్లతో రాష్ట్రంలో 1750 మంది దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ బైక్ లు పంపిణీ**

**-దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే ఇంద్ర ధనస్సు హామీలన్నీ అమలు చేస్తాం**

**-మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి.**





గాయత్రి వార్తలు

మార్కాపురం దివ్యాంగులకు మేలు చేసే విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందే ఉంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శనివారం మార్కాపురం జిల్లా మార్కాపురంలో దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ మోటార్ బైక్ లు మంత్రి డిఎస్ బీవీ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ...దివ్యాంగులకు మేలు చేసే విషయంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారు. రూ.17.5 కోట్లతో రాష్ట్రంలో 1750 మంది దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ బైక్ లు పంపిణీ చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద మొత్తంలో దివ్యాంగులకు ప్రతి నెలా రూ.6 వేలు, రూ. 15 వేలు పింఛన్ ఇస్తున్నాం. దివ్యాంగ శక్తి పథకంతో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. చరిత్రలో ఎన్నడు లేని విధంగా రూ. 4.38 కోట్లతో దివ్యాంగ హాస్టళ్లకు మరమ్మతులు చేస్తున్నాం. దివ్యాంగుల కోసం బాపట్లలో ప్రత్యేకంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తున్నాం. దివ్యాంగుల కోసం విశాఖలో రూ. 200 కోట్లతో పారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నాం. ప్రతి జిల్లాలో దివ్యాంగ భవన్ లు నిర్మిస్తాం. దివ్యాంగ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం, త్వరలో నియామక పత్రాలు అందజేస్తాం. దివ్యాంగుల కోసం కలెక్టరేట్లలో ప్రత్యేకంగా లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే ఇంద్రధనస్సు హామీలన్నీ అమలు చేస్తాం. విభిన్న ప్రతిభావంతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు డిసబుల్ కమిషన్ ఏర్పాటు చేసినట్లు త్వరలో దీనికి పూర్తి స్థాయి అధికారులను నియమిస్తాం. అంతేకాకుండా ప్రతి జిల్లాలో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేక డాక్టర్లను నియమిస్తామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, భాజపా జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గాయత్రి వార్తలు
24-05-2026

# అర్ధరాత్రి వేళ కదిరి అర్బన్ సర్కిల్, నల్లచెరువు పోలీస్ స్టేషన్లలో

**- జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు**
**- నైట్ బీట్, పెట్రోలింగ్ విధులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**
**- ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం**



గాయత్రి వార్తలు

జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, రాత్రివేళల్లో నేరాల నివారణకు ముందస్తు చర్యలను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కదిరి అర్బన్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌తో పాటు వలీసాబ్ రోడ్, నిజాం కాలనీ, కుటాగుళ్ల, కదిరి పట్టణంలోని ప్రధాన ప్రాంతాలు మరియు నల్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది హాజరు, బాధ్యతల నిర్వహణ, నైట్ బీట్ వ్యవస్థ పనితీరును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం బీట్ పాయింట్లు, పెట్రోలింగ్ ప్రాంతాల్లో పర్యటించి భద్రతా చర్యలు, గస్తీ నిర్వహణపై సమీక్షించారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌తో కమ్యూనికేషన్ వ్యవస్థ ఎలా కొనసాగుతుంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, రాత్రి గస్తీ నిర్వహణ, అనుమానితుల కదలికలపై సమాచార సేకరణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో నేరుగా మాట్లాడిన ఎస్పీ. ప్రజల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులు, ఏటీఎంలు, దేవాలయాలు మరియు జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో బీట్ వ్యవస్థ సమర్థవంతంగా కొనసాగాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా రాత్రివేళల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల వివరాలను నమోదు చేయడంతో పాటు అవసరమైతే వేలిముద్రలు సేకరించాలని సూచించారు. అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు మరియు ఇతర అసాంఘిక చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలివాహన తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, బీట్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం- జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజల రక్షణ, నేరాల నివారణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. రాత్రివేళల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతంగా కొనసాగుతాయని తెలిపారు. అత్యవసరం ఉంటే తప్ప అనవసరంగా రాత్రివేళల్లో బయట సంచరించవద్దని ప్రజలకు సూచించారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి, కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన "పశువుల నీటి తొట్లు"

గాయత్రి వార్తలు

రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగలో భాగంగా 2024- 25 సంవత్సరములో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వం చేపట్టిన పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ఒక్కొక్క నీటి తొట్టికి 33 వేల రూపాయలు విచ్చించి రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసింది. ఆశయము గొప్పది అయిన ఆచరణలో శూన్యం అనే చెప్పక తప్పదు. ప్రభుత్వ ఉద్దేశం పొలాలలో సంచరించే పశువులు, పక్షులు ఇతర జీవరాసులు దాహార్తికి ఇబ్బంది పడకుండా, పొలాలలో రోడ్ల వెంట ఎక్కడ అవసరం అనుకుంటే అక్కడ పశువుల ప్రయోజనార్థం, పశుపోషణ రైతులకు ఇబ్బంది లేకుండా, వారి పశువులు దాహార్తికి ఇబ్బంది పడకుండా, పొలాలలో అనువైన తావులలో రహదారుల వెంట ప్రతి గ్రామ పరిధిలోని పొలాలలో నీటి తొట్లను ఏర్పాటు చేసింది. మరి ఆ నీటి తోట్లకు నీరు ఎక్కడ నుండి వస్తుంది, ఆ నీటి తొట్లు ఎలా నిండుతాయి? వాటి బాధ్యత ఎవరిది అనేది సంబంధిత అధికారులు మర్చిపోయినట్టున్నారు. యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనం వృథమైనట్లేనని ప్రజలు భావిస్తున్నారు. 2025- 26 సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి పొలాల మీదకు వదిలిన పశువులుకు నీరు ఎక్కడ కూడా అందుబాటు లేక దాహంతో అల్లాడిపోతున్న పరిస్థితి, కొన్ని ప్రాంతాలలో పశువులు ఎండ తీవ్రతకు నీరు లేక చనిపోతున్న పరిస్థితులు. అన్ని గ్రామాలలో నిర్మించిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారి నెర్రెలుగొట్టి పనికిరాని స్థితిలో ఉన్న పరిస్థితి. కనీసం ట్యాంకర్ల ద్వారా నైనా ఆ నీటి తొట్లలో నీటిని నింపాలని ప్రయత్నం చేసిన గాని ఆ నెర్రెలు కొట్టిన నీటితోట్లలో నీరు నిల్వ ఉండని పరిస్థితి. ఒక్క సంవత్సర కాలంలోనే నీటి తొట్లు బద్దలుగా



నెర్రెలు కొట్టి ఎందుకు పనికిరాకుండా నిరుపయోగంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వ మంచి ఆలోచనతో నిర్మించిన గాని ఆచరణలోపం పశువుల నీటితోట్ల పథకం నిర్వీర్యమైనదనే ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆచరణలో కూడా జాగ్రత్త వహిస్తే ప్రస్తుతం ఎండలకు రైతులకు పొలాలలో తిరిగే పశువులకు, పక్షులకు, ఇతర జీవరాసులకు మంచి మేలు చేసిన ప్రభుత్వంగా ఉంది అనడంలో సందేహం లేదు. అధికారులు గమనించి పొలాలలో తిరిగే నోరులేని పశువులకు పక్షులకు జీవరాసులకు నీరు అందించగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు (నగదు రహిత అనగా ఉచితంగా చికిత్స)

**- హెల్మెట్ ఆవశ్యకత మరియు సైబర్ నేరాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల రూపంలో చూపించి ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన**



గాయత్రి వార్తలు

జె ఎన్ టి యూ కె అల్యూమినియం స్టేడియం నందు ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులకు, ట్రాఫిక్ రూల్స్ పై ట్రాఫిక్ 1 సి ఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి ఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ రూ. 1,50,000 లు వరకు రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత ఉచిత చికిత్స చేయబడును. ప్రమాదం జరిగిన తేదీ నుండి ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స రోడ్డు ప్రమాద బాధితులకు వర్తిస్తుంది. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్ వలన ఉపయోగములు ఆటో లలో పరిమితికి మించి ప్రయాణించరాదని, ఈవ్ టీసింగ్ మరియు మహిళల భద్రతల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందిసైబర్ నేరలలో భాగముగా 1) ఆన్లైన్ మోసాలు, 2) ఫేక్ లోన్స్ మోసాలు, 3) ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ 4) డిజిటల్ అరెస్టు 5) 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ , ఎన్ సి సి గ్రూప్ కెప్టెన్ పి ప్రవీణ్ బాబు, ఎస్ ఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లికార్జున రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదానం

గాయత్రి వార్తలు

పామూరు పట్టణంలో పోలీస్ స్టేషన్ సమీపంలో రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి 22వ వారం శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మాకు జీవితం ఇచ్చిన తల్లి రవణమ్మ పేరు సమాజంలో చిరస్థాయిగా నిలవాలంటే సేవా కార్యక్రమాలే మార్గం. వైద్య సేవలతో పాటు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప పుణ్యం. ప్రతి శనివారం ఈ అన్నదానాన్ని నిరంతరం కొనసాగిస్తాం అని తెలిపారు.






# టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్




గాయత్రి వార్తలు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు . పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నాము. పార్టీలో పొదుపు చర్యలను అమలు చేయాలనే ఉద్దేశంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పసుపు పండుగను సరికొత్త సాంకేతికతతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాము. ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు ఈ డిజిటల్ మహానాడు వేడుకలు జరుగుతున్నాయి అని,పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో కార్యక్రమం ఉంటుంది అన్నారు . ఎన్టీఆర్ భవన్ నుంచే ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేసి మహానాడు ఆన్‌లైన్ కార్యక్రమాలను పార్టీ తీర్మానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ల వారీగా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఈ వేడుకల్లో కేడర్, క్షేత్రస్థాయి నాయకులు పాల్గొనే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నవారంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా నాయకులు చొరవ తీసుకోవాలి అని తెలిపారు . దీనిపై ముందే అవగాహన కల్పించాలి. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ డిజిటల్ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగగింది అన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యే



గాయత్రి వార్తలు

కనిగిరిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి తో కలిసి 'క్లీన్ స్వీప్ ' కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఆర్టీసీ డిపో పరిసరాలను ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి తో కలిసి చీపురు పట్టి శుభ్రం చేసిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల శుభ్రత మనందరి బాధ్యతని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన దద్దాల

గాయత్రి వార్తలు



కనిగిరి పట్టణం గార్లపేట రోడ్డు భారత్ గ్యాస్ గూడెం పక్కన లిగుంటూరు ప్రసాద్ - భార్గవి నూతన గృహప్రవేశ వేడుకకు శనివారం లివైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న గుంటూరు ప్రసాద్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి,కొత్త ఇంట్లో అడుగుపెట్టిన మీకు సకల శుభాలు జరగాలని, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని,ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో చింతం శ్రీనివాసులు,ఇట్టెం కృష్ణ, ఇట్టెం వెంకటస్వామి,భూమిరెడ్డి వెంకటేశ్వర్లు,బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ది నుంచి హెల్లల్లల్లో.. సాంగ్ ప్రోమో విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.

# ఎప్పుడూ అదే పక్షపాత ధోరణి

కథానాయకులు ప్రధాన పాత్రలు పోషించే చిత్రాలకు లభించే బడ్జెట్‌లు, మద్దతు లాంటివి నాయికా ప్రాధాన్య ప్రాజెక్టులకు దొరకవంటోంది బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ. ఇటీవలే కేన్స్ చిత్రోత్సవంలో పాల్గొన్నారీమె. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో చిత్రపరిశ్రమ గురించి మాట్లాడారు. "మనది చాలా వైవిధ్యమైన దేశం. మనదైన శైలిలో మహిళా ప్రాధాన్య కథలను రూపొందించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఎలాంటి రీమేక్‌లు చేయకుండా.. ఒరిజినల్ కంటెంట్‌ను రూపొందించాలి. మన పురాణాలు, సంస్కృతులపై కూడా దృష్టిపెడతారని ఆశిస్తున్నా. హీరోలకు లభించే బడ్జెట్‌లు మాకు లభించవు. మహిళా చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద ఒక నిర్దిష్ట సామర్థ్యం మాత్రమే ఉంటుందనే పక్షపాత ధోరణి ఇండస్ట్రీలో ఎప్పుడూ ఉంటుంది. ఈ రోజుల్లో కూడా అలా ఉంటుందా అంటే బహుశా దాని గురించి ఎవరూ అంతగా మాట్లాడకపోయి ఉండొచ్చు. అంతేకానీ, లేదని మాత్రం కాదు. ప్రస్తుతం నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాను. ఇది నిరంతరం ఎదుర్కోవాల్సినదే. దానిని అధిగమించడానికి ఏకైక మార్గం ముందుకు సాగిపోతూ పని చేస్తూ ఉండడమే. నేను మాత్రమే కాదు నా తోటి నటీమణులు చాలా మంది.. తమ కెరీర్‌లో తమ కోసమే కాకుండా భవిష్యత్తులో తమ తర్వాత వచ్చే అనేక మంది కోసం వాస్తవ పరిస్థితిని మార్చడానికి నిరంతరం కృషి చేస్తూ ఆ పరిమితులను దాటుతున్నారనే భావిస్తున్నాన"ని అన్నారు. హ్యూమా ప్రస్తుతం యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'టాక్సిక్' చిత్రంలో నటిస్తోంది.




# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్



సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి.దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.





# సూర్య కరుప్పు.. రికార్డు కలెక్షన్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.

# వినాయక చవితికి జైలర్-2 ?




'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్

మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷–లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.